

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

బుధవారం 21 జనవరి 2026 పేజీలు 8


# నేరేడుచర్ల మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేస్తా

## పేదల జీవితాలలో వెలుగు నింపడమే తన ధ్యేయం

## రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** మహిళల జీవితాలలో ప్రత్యేకించి పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని అందులో భాగంగానే వడ్డీ లేని రుణాల పంపిణీ ఇస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖమంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం అయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపల్ ఆవరణలో నేరేడుచర్ల మున్సిపల్ పరిధిలోని 404 స్వయం సహాయక మహిళా సంఘాలకు 52, 07,399 రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు.అంతేకాక ఇందిరా మహిళా శక్తి పథకం కింద 5498 మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తాను ప్రజా జీవితంలో తపస్సులా ముందుకెళు న్నానని పేదల జీవితాలు బాగుపడేలా చేయడమే తన ధ్యేయమని అన్నారు. నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో వడ్డీ లేని రుణాల పంపిణీ తో పాటు 5498 మందికి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు.మిర్యాలగూడ నుండి నేరేడుచర్ల, కోదాడ మీదుగా ఖమ్మం జాతీయ రహదారి వరకు రహదా రిని వేయించింది గతంలో తానేనని గుర్తు చేశారు .ఉన్నత విద్యను అభ్యసించేందుకు హుజూర్నగర్‌లో (మిగతావార్త 2వ పేజీలో)

# ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే ప్రజా ప్రభుత్వం

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి (ఫ్లయింగ్ స్క్వాడ్ ) స్టాటిక్ సర్వైలెన్స్ టీంల పాత్ర అత్యంతకీలకమని జిల్లా కలెక్టర్, బి.చంద్రశేఖర్ అన్నారు.మంగళవారం ఆయన ఉదయాదిత్య భవన్ లో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన ఎఫ్ ఎస్‌టి ,ఎస్ఎస్‌టి ,ఫ్లయింగ్ స్క్వాడ్స్ బృందాలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని, ఎలాంటి ఉల్లం ఘనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నగదు, మద్యం, బహుమతులు, ఇతర ప్రలోభక వస్తువుల అక్రమ రవాణాను పూర్తిగా అడ్డుకోవాలని అన్నారు.చెక్‌పోస్టుల వద్ద నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ, అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని చెప్పారు.ఎఫ్ఎస్‌టి బృందాలు క్షేత్రస్థాయిలో చురుకుగా తిరుగుతూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలన్నారు.బృందాల నిర్వాణ బాధ్యతలు ఎలా నిర్వహిస్తారు. డబ్బు, మద్యం పట్టుబడితే ఎలా సీజ్ చేస్తారో? ఆయా బృందాలను అడిగి తెలుసుకున్నారు మున్సిపల్ ఎన్నికల హ్యాండ్ బుక్ ఒకటి పది సార్లు చూసుకొవాలని, (మిగతావార్త 2వ పేజీలో)

# రోడ్డు ప్రమాదాలను నియంత్రించడమే లక్ష్యం

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించడమే లక్ష్యంగా నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం “అరైవ్ అలైవ్ ” కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులు, యువత, ఆటో డ్రైవర్లు, ఆర్టీసీ బస్ డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా అనేక మంది రోడ్డు ప్రమాదాల్లో గాయపడుతూ ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.నల్గొండ జిల్లా పరిధిలో గత సంవత్సరం నమోదైన గణాంకాల ప్రకారం జిల్లాలో సుమారు 900 నుంచి 950 వరకు రోడ్డు ప్రమాదాలు (మిగతావార్త 2వ పేజీలో)

# ఎన్నికల ప్రవర్తనా నియమాళిని కచ్చితంగా అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఎఫ్ఎస్‌టి , ఎస్ఎస్‌టి (ఫ్లయింగ్ స్క్వాడ్ ) స్టాటిక్ సర్వైలెన్స్ టీం ల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్, బి. చంద్రశేఖర్ అన్నారు .మంగళవారం ఆయన ఉదయాదిత్య భవన్ లో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన ఎఫ్ఎస్‌టి ,ఎస్ఎస్‌టి,ఫ్లయింగ్ స్క్వాడ్స్ బృందాలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని, ఎలాంటి ఉల్లంఘనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.నగదు, మద్యం, బహుమతులు, ఇతర ప్రలో భక వస్తువుల అక్రమ రవాణాను పూర్తిగా అడ్డుకోవాలని అన్నారు.చెక్ పోస్టుల వద్ద నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ, అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని చెప్పారు.ఎఫ్ఎస్‌టి బృందాలు క్షేత్ర స్థాయిలో చురుకుగా తిరుగుతూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించాల న్నారు. బృందాల నిర్వాణ బాధ్యతలు ఎలా నిర్వహిస్తారు?డబ్బు, మద్యం పట్టుబడితే ఎలా సీజ్ చేస్తారో? ఆయా బృందాలను అడిగి తెలుసుకున్నారు మున్సిపల్ ఎన్నికల హ్యాండ్ బుక్ ఒకటి పది సార్లు చూసుకొవాలని,అవసరమైతే మున్సిపల్ కమిషనర్ సలహాలను తీసుకొవాలన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగాజిల్లా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని,వాట్సాప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి ఏవైనా సమస్యలు ఉంటే గ్రూప్ ద్వారా తెలియజేయాలని ఆదేశించారు. ఉద్యోగులు ఎన్నికలలో రాజకీయ పార్టీలకు సహాయం చేసిన ,ప్రచారం చేసినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. జిల్లాఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పూర్తిస్థాయి అప్రమత్తతతో పనిచేస్తుందని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిసరాల్లో భద్రతను బలోపేతం చేయాలని, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా పెట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.ప్రజలకు ఇబ్బందులు. కలగకుండా చూడాలని, పెళ్లిళ్ల సమయంలో, ఆస్పత్రికి వెళ్లే వారి సమయంలో ఉదాసీనతతో వ్యవహ రించాలని,నగదు, మద్యం పట్టుబడితే వీడియోగ్రఫీ ద్వారా చిత్రీకరించాలన్నారు . విధులను పారదర్శంగా నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి , గృహ నిర్మాణ సంస్థ పిడి రాజకుమార్, జెడ్పిసిఈఓ బి .శ్రీనివాసరావు, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్ టి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు హాజరయ్యారు.

# మున్సిపల్ పోరు లో కాంగ్రెస్ నుండి పోటీకి భారీగా దరఖాస్తులు

**35 వార్డుల నుండి 300 పైగా దరఖాస్తులు.**
**ప్రతి వార్డు నుండి సుమారు 10 మంది ఆశావాహుల దరఖాస్తు.**
**దరఖాస్తులను వడపోస్తున్న ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి.**



**కోదాడ, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కోదాడ మున్సిపాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్ల అభ్యర్థులుగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసేందుకు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో ఆశావాహుల నుండి దరఖాస్తులు స్వీకరించిన విషయం తెలిసిందే. మున్సిపాలిటీలో ఉన్న 35 వార్డుల నుండి సుమారు 300 పైగా 350 లోపు దరఖాస్తులు భారీగా వచ్చినట్లు తెలుస్తుంది. ప్రతి వార్డు నుండి సుమారుగా 7 నుండి10 దరఖాస్తులు అందజేసినట్లు సమాచారం. అధికార పార్టీ కావడంతో పోటీ చేసేందుకు ఎక్కువమంది పోటీ పడుతున్నారు. పార్టీలో ఉన్న పాతవారిని,కొత్తగా చేరిన వారిని నుండి దరఖాస్తులు రావడంతో ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి ఉత్తందరఖాస్తులను జాగ్రత్తగా వడపోస్తున్నట్లు తెలుస్తుంది. వచ్చిన దరఖాస్తులలో గెలుపు గుర్రాల కోసం పరిశీలన చేస్తున్నట్లు సమాచారం. 35 వాటర్ లోను దరఖాస్తు చేసుకున్న వారిలో 4 నుండి 5 మంది చైర్మన్ రైస్ లో ఉన్నవారు ఉన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ నాటికే ఎంపిక చేసి ప్రకటించాలని ఎమ్మెల్యే భావిస్తున్నట్లు తెలుస్తుంది. దరఖాస్తు చేసుకున్న వారిలో ఎవరికి పార్టీ టికెట్ లభిస్తుందో, ఎవరు విజయం సాధించి మున్సిపాలిటీ లో అడుగు పెడతారో వేచి చూడాల్సిందే.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి.**
**మహిళా సంఘాలకు కోటి 75 లక్షలు వడ్డీ లేని రుణాలు పంపిణీ.**



**కోదాడ,మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఉన్న మహిళలందరినీ కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు కోటి 75 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని అభివృద్ధి సాధించాలని ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందన్నారు. మహిళలందరూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ,మున్సిపల్ కమిషనర్ రమాదేవి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

**సర్పంచులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి...**
కోదాడ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఎన్నికైన సర్పంచులకు కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని కేఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో జరిగిన శిక్షణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు ప్రభుత్వము నుండి నిధులను సక్రమంగా సర్దరీ చేసుకొని గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే కీలకపాత్ర అన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చూసే బాధ్యత సర్పంచ్ అదే అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఆర్డీవో సూర్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ,తదితర అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలను నియంత్రించడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

చోటుచేసుకోగా, అందులో దాదాపు 360 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఈ మరణాల్లో సుమారు 90 శాతం మంది ద్విచక్ర వాహనదారులే కాగా, వారిలో హెల్మెట్ ధరించకపోవడమే ప్రధాన కారణమని వెల్లడించారు. హెల్మెట్ధరించడం ద్వారా ప్రాణాలను కాపాడుకునే అవకాశం ఎంతో ఎక్కువగా ఉంటుందని, హెల్మెట్ అనేది కేవలం ట్రాఫిక్ నిబంధన మాత్రమే కాకుండా ప్రాణ రక్షణకు అత్యంత కీలకమైన సాధనమని స్పష్టం చేశారు. అలాగే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా అతివేగం, మద్యం సేవించి వాహ నం నడపడం (డ్రంక్ అండ్ డ్రైవ్), ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన, మొబైల్ ఫోన్ వాడుతూ డ్రైవింగ్ చేయడం, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ , సీట్ బెల్ట్ ధరించక పోవడం వంటి అంశాలను ఎస్పీ వివరించారు. ఇవన్నీ నియంత్రిస్తే ప్రమాదాల శాతం గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. 18 సంవత్సరాలు నిండకముందే వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, మైనర్ డ్రైవింగ్ వల్ల ప్రమాదాల సంఖ్య పెరుగుతోందని అన్నారు. అలాగే మద్యం సేవించి వాహనం నడిపితే కేవలం డ్రైవర్?కే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడుతుందని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు భద్రత అనేది పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని జిల్లా ఎస్పీ తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటిస్తే తాము సురక్షితంగా ఉండటమే కాకుండా, ఇతరుల ప్రాణాలను కూడా కాపా డిన వారవుతామని అన్నారు. పోలీసులు శిక్షించడానికి కాదు, ప్రజల ప్రాణాల ను కాపాడేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నారని స్పష్టం చేశారు. ఈ అవగా హనా సదస్సులో రోడ్డు ప్రమాదాలకు గురైనప్పుడు తక్షణ ప్రాథమిక చికిత్సలో భాగంగా డాక్టర్ ద్వారా సీపీఆర్ పై అవగాహన కల్పించబడిందని,ప్రమాదంరహిత ప్రయాణానికి ప్రతి ఒక్కరం కృషి చేస్తామని పాల్గొన్న వారందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్బి డీఎస్పీ మల్లారెడ్డి, నల్లగొండ డీఎస్పీ కొలను శివ రాంరెడ్డి, 2 టౌన్ సీఐ రాఘవరావు, 1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్?బి సీఐ రాము, ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య, 2 టౌన్ ఎస్?ఐ సైదులు, రూరల్ ఎస్ఐ సైదా బాబు,ఆర్టీసీ డియం డీటీఆర్?బీ రిటైర్డ్ సీఐ అంజయ్య తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది, ఆటో డ్రైవర్లు, బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ అభ్యర్థిగా భూక్య రాంబాబు



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** మిర్యాలగూడ మున్సిపాలిటీ 6 వ వార్డు ఇందిరమ్మ కాలని బిఆర్ఎస్పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని వార్డు కమిటీ,తాజా మాజీ కౌన్సిలర్ సాధినేని ప్రవంతి శ్రీనివాస రావుఅధ్యర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎవతీఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ హాజరై మాట్లాడారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో బిఆర్ఎవతీఎస్ పార్టీ నుంచి మొట్టమొదటి 6 వ వార్డు అభ్యర్థిగా భూక్య రాంబాబు ను మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు ప్రకటించడం జరిగిందన్నారు. గత 10 ఏళ్ల కాలంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు కార్యాలయంలో ఎమ్మెల్యే పి.ఏ గా విధులు నిర్వహించినవిషయంతెలిసిందేన్నారు. రాంబాబు కి పట్టణంలో , నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులు, అధికారులు స్థానిక సంస్థల ఎన్నికల వ్యవస్థపై,సమస్యల పరిష్కారంపై పూర్తి అవగాహన ఉందన్నారు. గిరిజన ముద్దుబిడ్డ అయిన రాంబాబు ని మీరు మీ 6 వ వార్డు కౌన్సిలర్ గా గెలిపించుకొని అభివృద్ధి చేసుకోవాలని, రాంబాబు అయితే ఏ పక్షం కాకుండా మీ సమస్యలు తీర్చుతాడన్నారు. మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని బిఆర్ఎవతీఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ తెలిపారు. రానున్న ఎన్నికల్లో 6 వ వార్డు నుంచి భూక్య రాంబాబు కారు గుర్తుపై ఓటు వేసి భారి మెజారిటీతో గెలిపించుకోవాలని కాలనీ వాసులుకుకోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు సుంకోజు మురలిచారి, పులిపలుపుల శ్రీనివాస్ గౌడ్, షేక్ ఫయాజ్, మెరుగు రాజు యాదవ్, వెంకటేశ్వర్లు,యాదగిరి రాజు,రామాచారి, సురేష్,సుధాకర్,నాగేశ్వర రావు, వెంకన్న,కావలి వెంకన్న,ఇస్లావత్ రమేష్ నాయక్,ఇక్బాల్,మోహన్ రెడ్డి,రమేష్ చారి,రఘురామయ్య, మహిళ నాయకులు కవిత, మంజుల,పుష్ప, ఆదిలక్ష్మి, ధనలక్ష్మి,అనంతమ్మ, పద్మ, అఖిల, అండాలు, అంజమ్మ, మణెమ్మ, నాగమణి , లలిత, శ్రావణి, అరుణ, పాల్గొన్నారు.

## నేరేడుచర్ల మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేస్తా

(మొదటి పేజీ తరువాయి)

7.50 కోట్ల రూపాయలతో జూనియర్ కళాశాలను, 4.50 కోట్ల రూపాయలతో డిగ్రీ కళాశాల భవనాలు నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని,హుజూర్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో 2.5 కోట్లతో సిటీ స్కాన్, డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకుగాను హుజూర్నగర్ లో మెగా జాబ్ మేళాలను నిర్వహిస్తే 40 వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకొని 4500 మందికి ఉద్యోగాలు ఇచ్చినట్లు మంత్రి వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం రాకముందు గత ప్రభుత్వం పేద ప్రజలకు దొడ్డ బియ్యాన్ని ఇచ్చేదని అలాంటిది మేము అధికారంలోకి వచ్చాక సన్న బియ్యం ఇస్తున్నామని అంతేకాక అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాల పెద్ద భరోసా అని అన్నారు. బ్యాంకు లింకేజీ ద్వారా తీసుకున్న రుణాలపై వడ్డీని ప్రభుత్వమే చెల్లించి వారికి పెద్ద ఎత్తున తోడ్పాటు అందిస్తున్నదన్నారు. నేరేడుచర్ల మున్సిపాలిటీలో 52,07,399 రూపాయల వడ్డీ లేని రుణంతోపాటు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఆర్పీ లు, మున్సిపల్ సిబ్బంది ఇందిరమ్మ చీరలను జాగ్రత్తగా అర్హులైన ప్రతి ఒక్కరికి బాధ్యతగా పంపిణీ చేసి ప్రతి చీరకు రసీదు తీసుకోవాలని ఆయన సూచించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా ఎస్పీ కే నరసింహ, మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి, వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి,ఆర్డీవో శ్రీనివాసులు, కొనతం చిన్న వెంకటరెడ్డి నూకల సందీప్ రెడ్డి పేర బోర బోయిన వీరయ్య మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, గోపాల్ మోతిలాల్ మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్ మెప్మా సిబ్బందిార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే ప్రజా ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

అవసరమైతే మున్సిపల్ కమిషనర్ సలహాలను తీసుకోవాలన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగాజిల్లా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుం దని,వాట్సాప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి ఏవైనా సమస్యలు ఉంటే గ్రూప్ ద్వారా తెలియజేయాలని ఆదేశించారు. ఉద్యోగులు ఎన్నికలలో రాజకీయ పార్టీలకు సహాయం చేసిన ,ప్రచారం చేసినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. జిల్లాఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పూర్తిస్థాయి అప్రమత్తతతో పనిచేస్తుందని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిసరాల్లో భద్రతను బలోపేతం చేయాలని, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా పెట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు. కలగకుండా చూడాలని, పెళ్లిళ్ల సమయంలో, ఆస్పత్రికి వెళ్లే వారి సమయంలో ఉదాసీనతతో వ్యవహరించాలని,నగదు, మద్యం పట్టుబడితే వీడియోగ్రఫీ ద్వారా చిత్రీకరించాలన్నారు . విధులను పారదర్శంగా నిర్వహించాలని చెప్పారు. ఈకార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి , గృహ నిర్మాణ సంస్థ పిడి రాజకుమార్, జెడ్పిసిఈఓ బి .శ్రీనివాసరావు, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు హాజరయ్యారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన కేతావత్ శంకర్ నాయక్

**అడవిదేవులపల్లి, మేజర్ న్యూస్:**



ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ఆఫీస్ నందు సూర్య దిన పత్రిక నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ను మంగళవారం నాడు తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ చేతుల మీదుగాఆవిష్కరించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తుంది పత్రిక రంగమే అని అన్నారు. సమస్యలను వెలికి తీసే అధికారులకు వెళ్లడంలో సూర్య దినపత్రిక ముందుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య న్యూస్ రిపోర్టర్ కలకొండ హరీష్ సర్పంచ్ లు. మాజీ ఎంపీటీసీ లు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎన్ ఎస్ వి ఐ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# మహిళల సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**రెండు లక్షలకుపైగా చీరల పంపిణీ**
**ఒక రూపాయి వడ్డీ పథకం ద్వారా రూ.78 లక్షల పంపిణీ**
**స్వయం సహాయక సంఘాలతో బలపడుతున్న మహిళా శక్తి**
**ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు కొత్త బలం**
**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**ఆలేరు, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక మైనారిటీ ఫంక్షన్ హాల్ లో మంగళవారం పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ,ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనను పెంపొందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,పేదరిక నిర్మూలన దిశగా తెలంగాణ ప్రభుత్వం ప్రజాపక్ష విధానాలతో నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.మహిళా సాధికారత ద్వారా కుటుంబాలు,సమాజం,రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గతంలో పది సంవత్సరాల పాటు బిఆర్?ఎస్ ప్రభుత్వం ఆలేరుకు సరైన అభివృద్ధి చేయలేదని విమర్శించారు.రైల్వే అండర్?పాస్ ప్రారంభం కాలేదని,తమ ప్రభుత్వం రైల్వే అండర్ పాస్ ప్రారంభించి పూర్తి చేసిందని,ఆలేరు గ్రామాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేసిన తరువాత ఉపాధి పనులు తగ్గాయని తెలిపారు.అయితే ప్రస్తుత ప్రభుత్వం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే డిఆర్డిఓ నాగిరెడ్డి హాజరై మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 427 గ్రామాలకు చెందిన మహిళలకు రెండు లక్షలకు పైగా చీరలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇది మహిళా సంక్షేమంపై ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు.ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో 375 స్వయం సహాయక సంఘాలు క్రియాశీలంగా పనిచేస్తున్నాయని,వాటి ద్వారా మహిళలుఆర్థికంగా బలోపేతం అవుతున్నారని వివరించారు. ఒక రూపాయి వడ్డీ పథకం రూ.78 లక్షలు జమ మహిళలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు అమలు చేస్తున్న ఒక రూపాయి వడ్డీ పథకం గొప్ప విజయం సాధించిందని అధికారులు తెలిపారు.డిసెంబర్ 23 నుంచి ఇప్పటి వరకు రూ.78 లక్షలు, 87,160 ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. మహిళలు జమ చేసే పొదుపు మొత్తాలను తిరిగి వి.ఎల్.ఎఫ్,టి.ఎల్.ఎఫ్ సంఘాల ద్వారా ప్రభుత్వం చెల్లిస్తుందని,దీనివల్ల పొదుపు అలవాటు పెరిగి,ఆర్థిక స్వావలంబన మరింత బలపడుతుందని చెప్పారు.అలాగే 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు చీర అందేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు,అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు,డి ఆర్ డి ఓ నాగిరెడ్డి,తాసిల్దార్ వి.ఆంజనేయులు,పురపాలక కమిషనర్ బి.శ్రీనివాస్,మేనేజర్ జగన్మోహన్,వీబీకేలు,పురపాలక సిబ్బంది,స్వయం సహాయక సంఘాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## ఎమ్మెల్యే జయవీర్ రెడ్డిని కలిసిన సర్పంచ్, వార్డు మెంబర్లు



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డిని పిట్టలగూడెం గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు మరియు ముఖ్య కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం హాలియాలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనను కలిసి గ్రామ సమస్యలపై చర్చించి, వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పిట్టలగూడెం గ్రామంలో నెలకొన్న పలు దీర్ఘకాలిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా అంతర్గత సి.సి. రోడ్ల విస్తరణ, మురుగునీటి కాల్వల (డ్రైనేజీ) మరమ్మతులు, మరియు వీధి దీపాల ఏర్పాటు తక్షణమే చేపట్టాలని కోరారు. వ్యవసాయ రంగం లో రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను, సాగునీటి సరఫరా మెరుగు పరచాల్సిన అవసరాన్ని వివరించారు.అర్హులకు సంక్షేమ ఫలాలు అందాలి: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పెన్షన్లు వంటి సంక్షేమ పథకాలు గ్రామంలోని అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా చూడాలని ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేను కోరారు. కార్యకర్తలు పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న చర్య లను వివరించగా, ఎమ్మెల్యే వారిని అభినందించారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యేప్రజాప్రతినిధులు వివరించిన సమస్యలపై ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గ అభివృద్ధిలో పిట్టలగూడెం గ్రామా నికి ప్రాధాన్యత ఇస్తామని, పెండింగ్‌లో ఉన్న పనులకు నిధులు మంజూరు చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సర్పంచ్, వార్డు సభ్యులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పిట్టలగూడెం గ్రామ , ఉపసర్పంచ్ మారపాక అంబేద్కర్, మండల ఉపాధ్యక్షుడు మారెడ్డి యాదగిరిరెడ్డి,పిట్టల గూడెం పిట్టలగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి మారెడ్డి యోగిధర్ రెడ్డి బొల్లం సత్యనారాయణ కట్ట నర్సింహ వనం లతీఫ్ పులకరం యాదగిరి పులకరం సత్యనారాయణ కట్టా మనోహర్ బండారు మల్లయ్య బండారు సతీష్ పోలె రవీంధర్ పోలె దుర్గా ప్రసా పాలడుగు పవన్ కుమార్ మరపాక ధీరజ్ పాల్వాయి జలంధర్ రెడ్డి మారెడ్డి లక్ష్మా రెడ్డి కొప్పోజు శంకరాచార్య బొల్లం నర్సింహ పాలడుగు సైదమ్మ శేఖర్ బొల్లం కృష్ణ మారెడ్డి వేణు కుమార్ రెడ్డి సూదిని నర్సింహా రెడ్డి సుదిని శేఖర్ రెడ్డి పాల్వాయి శ్రీనివాస్ రెడ్డి వందనపు పాండు పోల్ నారాయణ నలగంటి కృష్ణయ్య పసు సత్యనారాయ మారెడ్డి శేఖర్ రెడ్డిపోలె లాలయ్య బొంగరాల ప్రవీణ్ విజయ్ పులకరం సుధాకర్ పాల్గొన్నారు.

## జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**తుర్కపల్లి, మేజర్ న్యూస్:** తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మిరి శెట్టి నరసింహులు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో మండలంలోని ములకలపల్లి, సంగ్యతండా, రాంపూర్ తండా, బాబుల నాయక్ తండ, పెద్దతండ, రుస్తాపురం ,ధర్మారం ,రామోజీ నాయక్ తండ, గొల్లగూడెం, పల్లె పహాడ్ ,మోతీరామ్ తండా గ్రామాల్లో టీఆర్పి జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు .అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పాంగల కిష్టయ్య ,మోత్కుపల్లి రఘు, పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు గుర్తింపు



**మోత్కూర్, మేజర్ న్యూస్:**ప్రధానోపాధ్యాయునిగా, మండల విద్యాధికారిగా పాఠశాల విద్యాభివృద్ధి కొరకు చేసిన సేవలకు మోత్కూరు విశ్రాంత మండల విద్యాధికారి ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి తెలంగాణ పాఠశాల విద్యాశాఖ అధికారుల ప్రశంసలు అందుకున్నారు. మంగళవారం హైదరాబాద్ లోని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విద్యాశాఖ డైరెక్టర్ ఇ.నవీన్ నికోలస్ ఐఏఎస్ గోపాల్ రెడ్డిని ప్రశంసా పత్రం తోపాటు శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ఆర్థిక సాయం అందజేసిన రేషన్ డీలర్ల సంఘం



**వలిగొండ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ రేషన్ డీలర్ జూలకంటి శ్రీధర్ భార్య జూలకంటి సరస్వతి మరణించిన సందర్భంగా జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం తరపున రూ 50000 రూపాయల ఆర్థిక సహాయం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం లో సమక్షంలో జిల్లా డీఎసచవతీతీచ రోజా రాణి చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో మండల తశీహల్దార్ దశరథ డిటిసి ఎస్ బాల మణి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు అలగల రాజన్న జిల్లా ఉపాధ్యక్షులు సుర్వీ వెంకటేశం గౌడ్ తోట సువర్ణ నర్సిరెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి సునీత శ్రీనివాస్ మోత్కూరు ఐఎం జి పాయింట్ అధ్యక్షులు సైదులు గుండాల మండల అధ్యక్షులు హరికిషన్ , వలిగొండ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పాశం స్వామి కార్యదర్శి ఎం డి ఫరిదా జహంగీర్ డీలర్లు కృష్ణారెడ్డి , స్వామి అండాలు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం



**నూతనకల్,మేజర్ న్యూస్:** సీఎం సహాయ నిధి పేదలకు ఒక వరం అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ సహకారంతో 16 మంది లబ్ధిదారులకుగాను 5,51,000 రూపాయల చెక్కులను అందజేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బక్క హేమ్లా తండా సర్పంచ్ గుగులోతు కృష్ణ నాయక్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొల్క సైదులు యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరబోయిన వెంకన్న,బొల్క మల్లయ్య,వీరబోయిన ఎర్రయ్య, గుగులోతు వీరన్న,సానబోయిన శంకర్,వేల్పుల నాగయ్య,బొల్క గురప్ప తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం

**మిర్యాలగూడ (మాడ్గులపల్లి) ,మేజర్ న్యూస్:**



మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్ల ప్రాజెక్టు పరిధిలో ని మాడ్గులపల్లి మండలం గుర్రప్పగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని కోయిలపాడు అంగన్వాడి కేంద్రంలో మంగళవారం చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిడిపిఓ చంద్రకళ ,గ్రామపంచాయతీ సర్పంచ్ అందరి మారయ్య పాల్గొని మాట్లాడారు. ప్రీస్కూలు ప్రాముఖ్యత గురించి తెలియజేసి గర్భిణీలు బాలింతలు పిల్లలు మంచి పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నంద్యాల వణాకర్ ,స్కూల్ హెడ్మాస్టర్ శేఖర్ రెడ్డి , సూపర్వైజర్ నాగమణి , అంగన్వాడి టీచర్ పార్వతి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏనుగుల జానకి రెడ్డి ,ఆయా జ్యోతి తల్లులు పిల్లలు తదితరులుపాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో ఉంచేందుకు నిరంతరం కృషి

- మహిళా సంఘాలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు
-ఈ నెల 23న మట్టపల్లి దేవాలయానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రాక
-ప్రభుత్వ వ్యవసాయ కళాశాలకు శంకుస్థాపన చేయనున్న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
-రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** హుజూర్ నగర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మహిళలకు వడ్డీ లేని రుణాలలో భాగంగా హుజూర్ నగర్ మున్సిపాలిటీలో 365 స్వయం సహాయక సంఘాలకు 1, 36,62,586 రూపాయల చెక్కులను అందజేశారు. సూర్యాపేట జిల్లాలోని 109 మంది దివ్యాంగులకు 1.09 కోట్ల రూపాయల వ్యయం చేసే దివ్యాంగుల పరికరాల మంజూరు అవ్వగా కోదాడ, నియోజకవర్గంలకు చెందిన 50 మందికి అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత మహిళలతో పాటు పట్టణ ప్రాంత మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద చెక్కులను పంపిణీ చేస్తున్నదని చెప్పారు.దివ్యాంగులు ట్రై సైకిల్స్, మోటర్ స్కూటీలు,లాప్ టాప్ లను ఇస్తున్నామని హుజూర్ నగర్ లో ఎక్కువ సంఖ్యలో పరికరాలు అవసరం అయితే ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని అర్హత ఉన్న వారందరికీ దివ్యంగా పరికరాలు ఇస్తామన్నారు.హుజూర్ నగర్ లో 912మహిళా సంఘాలకు బ్యాంకు రుణాల కింద 272 కోట్ల రూపాయలు,స్త్రీ నిధి కింద 785 సంఘాలకు 32 కోట్లు 60 లక్షలు, స్వయం ఉపాధి కింద 127 సంఘాలకు 1.90 కోట్ల రూపాయల రుణాలను అందజేసినట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీలో భాగంగా హుజూర్నగర్ మున్సిపాలిటీలో 7836 చీరలను పంపిణీ చేస్తున్నామని ఈనె ల 22న ఇంకా అవసరమైన వారందరికీ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా అనేక కార్యక్రమాలను చేపట్టామని ప్రత్యేకించి వైద్య సహాయం అవసరమైన వారికి అవసరమైన 461 మందికి కోటి 92 లక్షల రూపాయల చెక్కులను నేడు పంపిణీ చేశామని, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఇప్పటి వరకు 21 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందని రామస్వామి గుట్ట దగ్గర ఉన్న 2160 సింగిల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇండ్లు లేని నిరుపేదలకు ఇస్తామని,ఇల్లు అవసరమైన వారు రెండు రోజుల్లో దరఖాస్తుల సమర్పించాలని మంత్రి కోరారు. పట్టణంలో



డిగ్రీ,జూనియర్ కళాశాలల నిర్మాణం,ఆసుపత్రిలో సిటీ స్కాన్, డయాలసిస్, బ్లడ్ బ్యాంకు వంటివి ఏర్పాటు చేశామని నాగార్జునసాగర్ కింద ఇప్పటి వరకు పండించని విధంగా రెండేళ్లలో అత్యధిక పంట పండించడమే కాకుండా ఎం ఎస్ పి కి అత్యధిక ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో 13,500 కోట్ల రూపాయల వ్యయంతో 3.17 కోట్ల మందికి ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్నబియ్యాన్ని ఇస్తున్నామని,హుజూర్ నగర్ లో 123 కోట్ల రూపాయలతో వ్యవసాయ కళాశాల మంజూరు అయిందని ఈ నెల 23న రాష్ట్ర గవర్నర్ ద్వారా వ్యవసాయ కళాశాల శంకుస్థాపనకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు.మహిళా సంక్షేమంలో భాగంగా ఆర్టీసీలో ఉచిత ప్రయాణాన్ని కల్పించడం జరిగిందని,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తీస్తున్నామని,సన్న బియ్యం, నూతన రేషన్ కార్డ్,విద్య,వైద్యం,రహదారులను ఏర్పాటు చేశామని, నిరుద్యోగ యువతకు జాబ్ మేళా నిర్వహించి 4500 మందికి ఉద్యోగాలు ఇచ్చామని,28 కోట్లతో ఔటర్ రింగ్ రోడ్ నిర్మించానని తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ వడ్డీ లేని రుణాల ద్వారా మహిళలు ఆదాయాన్ని సమకూర్చుకొని అభివృద్ధి చెందేందుకుప్రభుత్వమే వడ్డీ చెల్లిస్తున్నదని అన్నారు.అలాగే దివ్యాంగులకు ఇచ్చే పరికరాల ద్వారా వారికి ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్,జిల్లా ఎస్పీ కే నరసింహ, రాష్ట్ర వికలాంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధికా దేశ్ ముఖ్, ఆర్డిఓ శ్రీనివాస్ లు, తదితరులు, పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

## సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం



**రామన్నపేట, మేజర్ న్యూస్:** పరిసరాల పరిశుభ్రత లో గ్రామ ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పరిసర ప్రాంతాలను కలుషితం కాకుండా చూసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం మునిపంపుల గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం తెలిపారు. గ్రామంలో ఒకటవ వార్డులో అపరిశ్రుతంగా పేరుకుపోయిన కంప చెట్లని, పిచ్చి మొక్కలని తొలగించి మూసుకుపోయిన రహదారులను జెసిబి తో శుభ్రం చేయించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేశం మాట్లాడుతూ గ్రామంలో తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి గ్రామపంచాయతీ చెత్త ట్రాక్టర్ లో వేయాలని ఇంటి పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన పెంట దిబ్బలను, పిచ్చి మొక్కలను తొలగించుకోవాలని. ప్రధాన వీధుల్లోపరిసరాల శుభ్రతకు గ్రామపంచాయతీ బాధ్యతగా పనిచేస్తుందని గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని గెలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రతలో గ్రామ ప్రజలందరూ భాగస్వామ్యం అయినప్పుడే ఆరోగ్యకరమైన గ్రామంగా విలసిల్లుతుందని అన్నారు. గత పది రోజులుగా మూసుకుపోయిన ప్రధాన వీధులను శుభ్రం చేస్తూ పరిసరాల పరిశుభ్రత కు పాటుపడడం జరుగుతుందని అన్నారు.గ్రామంలో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తున్నందుకు గ్రామ సర్పంచి వెంకటేశం కు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ తాళ్ళ క్రాంతి కుమార్, వార్డు సభ్యులు యాదాసు మంగమ్మనర్సింహా, యాదాసు లక్ష్మణ్, గ్రామ ప్రజలు ఎండీ మైనొద్దీన్,కూనూరు లింగస్వామి,సప్పిడి భగవంత రెడ్డి, నోముల నర్సిరెడ్డి,ఎండీ బద్రోద్దీన్,శానగొండ శ్రీధర్,ఉయ్యాల స్టాలిన్,గ్రామ పంచాయతి సిబ్బంది బూడిద మారయ్య, కనుకుంట్ల భారతమ్మ పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

## మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరపనున్న నేపథ్యంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.ఎఫ్ నియోజకవర్గ ఇన్చార్జి బొల్లం మల్లయ్య యాదవ్ మంగళవారం లక్ష్మీపురం, తమ్మర, కొమరబండ గ్రామాలలో పార్టీ నాయకులతో సమావేశాలు నిర్వహించి, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిదిన్నరేళ్ళ బిఆర్ఎస్ పార్టీ పాలనలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యం లో అనేక ప్రజా సంక్షేమ పథకాలను అందించి రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచాడని ఆయన అన్నారు. గడచిన రెండు సంవత్సరాల క్రితం అలివి కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన ఈ మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వానికి గడిచిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో పల్లె ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని, రేపు జరగబోయే మున్సిపాలిటీల్లో ఎన్నికల్లో కూడా పట్టణ ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని, ఆయన అన్నారు. ముఖ్యంగా టిఆరచవతీతీచస్ పాలనలో పట్టణ ప్రగతి పథకం కింద మున్సిపాలిటీల్లో అన్ని రంగాలలో అభివృద్ధి చేసి పట్టణాలను తీర్చిదిద్దిన బీఆరచవతీతీచస్ పాలనకు గడచిన రెండేళ్లుగా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ పాలనకు ఉన్న తేడాను పట్టణ



ప్రజలు అన్ని విధాల గమనిస్తున్నారని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో కోదాడ మున్సిపాలిటీలో 35 వార్డులలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించి కోదాడమున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరవేయటం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణ టిఆరచవతీతీచస్ పార్టీ అధ్యక్షుడు షేక్ నయీమ్, మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్యబాబు, మాజీ సర్పంచ్ అనంతు సైదయ్య, కర్ల సుందర్ బాబు, ఎండి ఇమ్రాన్ ఖాన్,మామిడి రామారావు, అలవాల వెంకట్, కనగాల శ్రీధర్, కోదాటి కృష్ణయ్య, వేముల వీరబాబు,బొజ్జ గోపి, గుండె రాజేష్ ,కార్తీక్ పాల్గొన్నారు.

# స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కుంభం

భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః



స్వర్ణగిరి దివ్య క్షేత్రం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని మంగళవారం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సందర్శించి స్వామి వారి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణం కుంభంతో స్వాగతం పలికి స్వామివారి ప్రసాదాలను అందజేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులకు దే దీప మాన్యంగా విరజిల్లుతూ పలు గ్రామాల నుండి భక్తులు దర్శనం ఇస్తున్నారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు అదేవిధంగా స్వర్ణగిరి దివ్య క్షేత్రాన్ని ఇంత అద్భుతంగా నిర్మించి ఇన్ని కార్యక్రమాలు ఏర్పాటు చేసిన ఆలయ నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు మంగళవారం కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# చండూరు మున్సిపల్ ఎన్నికల సమావేశం

**చండూర్, మేజర్ న్యూస్:** స్థానిక భారత్ చంద్ర గార్డెన్ లో జరిగిన మున్సిపల్ ఎన్నికల సమావేశంలో మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా రాష్ట్ర నాయకులు మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ కర్నాటి ధనంజయ ఎన్నికల కన్వీనర్ బొబ్బిల మురళి మనోహర్ రెడ్డి కో- కన్వీనర్లు తడకమల్ల శ్రీధర్, వరికుప్పల యాదగిరి రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డులలో పోటీ చేసి అత్యధిక స్థానాలతో బిజెపిని గెలిపించి మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగరవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఇట్టి కార్యక్రమంలో. రాష్ట్ర ఓబీసీ అధికార ప్రతినిధి కోమటి వీరేశం , జిల్లా కౌన్సిల్ సభ్యులు బూతురాజ్ శ్రీహరి, జిల్లా నాయకులు మంచు కొండ రామ్మూర్తి, సోమ నరసింహ, అన్నపర్తి యాదగిరి, బోడ ఆంజనేయులు, పేర్ల గణేష్ సముద్రాల వెంకటేశ్వర్లు, రావిరాల శ్రీను, బిజిలి యాదయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి భూతరాజు స్వామి, సీనియర్ నాయకులు బొబ్బిలి శివ,



చనగాని శేఖర్, చెరుపల్లి కృష్ణ, దొటి కిరణ్, పున్నా అరుణోదయ ,గన్నవరం నాగరాజు,గోల్కొండ వినోద్ కుమార్ , కొండ్రెడ్డి సురేష్, దోటి శివ, గోల్లూరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా జాతీయ మాహాసభలను జయప్రదం చేయాలి

**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** ఈనెల 25 నుండి హైదరాబాదులో జరిగే ఐద్వా జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా నాయకురాలు సుందరి రమాదేవి ఆమె కోరారు మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో జెండా ఆవిష్కరణ చేసి ఆమె మాట్లాడుతూ మహిళల రక్షణ వారి హక్కుల సాధనకు ఐద్వా నిరంతరం కృషి చేస్తుదన్నారు ఈ కార్యక్రమంలో భూతం సరిత పెండెం నాగజ్యోతి లింగమ్మ జుట్టుకొండ సుశీల మహాలక్ష్మి వెంకటమ్మ సరోజన రాజు నారాయణమ్మ యల్లావుల పిచ్చమ్మ జ్యోతి నాగమ్మ నాగమణి విజయ రమణ తదిరులు పాల్గొన్నారు.

# స్లాట్ బుకింగ్ లేకపోవడంతో పత్తి రైతుల కన్నీరుమున్నీరు..?

## అధికారులు పట్టించుకోవాలి :రైతు గాదెపాక అంజయ్య
## సిసిఐ అధికార్లు వెంటనే స్లాట్ బుకింగ్ వదలాలి
## లేనిపక్షంలో ఆత్మహత్యే శరణ్యం
## ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని వేడుకోలు



ఈ నెలాఖరు వరకు స్లాట్ లు వదలాలి:రైతు గాదెపాక అంజయ్య.

**మునుగోడు,మేజర్ న్యూస్:** స్లాట్ బుకింగ్ లేక మునుగోడు మండల వ్యాప్తంగా పత్తి రైతులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. సిసిఐ అధికారులు,జిల్లా కలెక్టర్ లు స్పందించి వెంటనే స్లాట్ బుకింగ్ వదలాలనీ కోరుతున్నారు.పత్తి సీజన్ చివరి దశకు చేరుకున్న సమయంలో స్లాట్ బుకింగ్ వ్యవస్థ రైతులకు శాపంగా మారిందనీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలకు పత్తి తీసుకెళ్లాలంటే ముందుగా ఆన్‌లైన్ స్లాట్ బుక్ చేసుకోవాలని నిబంధన ఉండటంతో, స్లాట్?లు దొరకక వేలాది మంది పత్తి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రోజుల తరబడి ఎదురుచూస్తున్నాస్లాట్‌లు ఓపెన్ కావడం లేదని, అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు.స్లాట్ బుకింగ్ ఆలస్యం వల్ల రైతులు పండించిన పత్తి ఇళ్ల వద్ద, పొలాల వద్ద క్వింటాళ్ల కొద్ది నిల్వ ఉన్నదని మండిపడుతున్నారు. ఇప్పటికే అకాల వర్షాల వలన పత్తి దిగుబడిరాక రైతన్నలు పీకల్లోతు కష్టాలు పడ్డారు.వచ్చిన దిగుబడి కాస్త ప్రభుత్వ మద్దతు ధర పొందామంటే సకాలంలో స్లాట్లు లేక దళారుల చేతిలో తక్కువ ధరకు అమ్మాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని రైతులు వాపోతున్నారు.పత్తిని తీయుటకు పక్క రాష్ట్రం అయినా ఆంధ్రప్రదేశ్ నుండి కూలీలను తీసుకువస్తే రవాణా ఖర్చులు, కూలీల ఖర్చులు పెరిగి అప్పుల భారం మరింత ఎక్కువ అయిందని రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నామని మండల వ్యాప్తంగా రైతన్నలు కన్నీరుమున్నీరు అవుతున్నారు.బ్యాంక్ రుణాలు, ప్రైవేట్ అప్పులు, కుటుంబ ఖర్చులు, పిల్లల చదువుల భారం అన్నీ కలసి రైతులను కుంగ దిశయానీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ప్రభుత్వం చొరవ తీసుకొని ఈ నెలాఖరు వరకు స్లాట్ లు వదలాలనీ మండలంలోని చల్మెడ గ్రామానికి చెందిన రైతు గాదెపాక అంజయ్య సిసిఐ అధికారులకు, జిల్లా కలెక్టర్ కి మొర పెట్టుకుంటున్నాడు. ప్రభుత్వం కనుక చొరవ తీసుకోకుంటే మాత్రం ఆత్మహత్యే శరణ్యం అంటూ రైతు కన్నీటి పర్యంతమవుతున్నాడు.ఈ పరిస్థితికి కారణమైన స్లాట్ బుకింగ్ విధానాన్ని వెంటనే సడలించాలని డిమాండ్ చేస్తున్నాడు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తక్షణమే చొరవ తీసుకుని జిల్లా,రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడాలని పత్తి రైతులు సమస్యలను పరిష్కరించాలని వేడుకుంటున్నాడు. రైతుల కష్టాలను ప్రభుత్వం సీరియస్?గా తీసుకుని, వెంటనే స్లాట్ బుకింగ్ సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నాడు.ఇప్పటికైనా సిసిఐ అధికారులు స్పందించి స్లాట్ బుకింగ్ వదలాలని రైతులకు న్యాయం చేయాలని, వేడుకుంటున్నారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



మునగాల, మేజర్ న్యూస్ మండలపరిధిలోని తాడ్వాయి గ్రామ పంచాయతీ ఆవరణంలోనూతన సంవత్సరం2026 క్యాలెండర్ను డైరీని మంగళవారం సర్పంచ్ కొలిశెట్టి రామ్బాయమ్మ బుచ్చి పాపయ్య చేతులమీదగా ఆవిష్క రిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్రికలు ప్రజల మనోభావా లను, ఆకాంక్షలను ,ఆశయాలను ,ప్రభుత్వానికి తెలియజేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా ఉన్న పత్రికలను ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు. సమస్యలను వెలికి తీసే అధికారులకు వెళ్లడంలో సూర్య దినపత్రిక ముందుంది అన్నారు,సూర్య దినపత్రిక నిష్పక్షపాతంగా వార్తలు రాస్తూ ప్రజల మన్నన పొందుతుందన్నారు. కార్యక్రమములో సూర్య దిన పత్రిక మండల రిపోర్టర్ బంగారపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు నాయకులకు ఆహ్వానం

**చింతపల్లి, మేజ్ న్యూస్:** చింతపల్లి మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలోఈ నెల 23 వతేది నుండి 25 వరకు జరిగే శ్రీ శ్రీ శ్రీ చెన్నకేశవస్వామి, రథసప్తమి, బ్రహ్మోత్సవాల్లో పాల్గోనాలని గొల్లపల్లి గ్రామస్థులు ఈ రోజు హైదరాబాదులోని బిఆరచవతీచస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల. వెంకటరెడ్డి ,కేతావత్ భిల్యా నాయక్ ను ఆహ్వానించారు. వారి నివాసంలో ఆహ్వాన పత్రికను అందించగా తమ ఆహ్వానం మేరకు ఎంతో భక్తిశ్రద్ధలతో జరిగే ఈ రథోత్సవంలో ఖచ్చితంగా పాల్గొంటామని మాజీ జెడ్పిటిసి కంకణాల .ప్రవీణ వెంకటరెడ్డి దంపతులు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కౌలు పెంపుకు నేడు రైతులతో సమావేశం



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆదివరాహ లక్ష్మీ నరసింహ వేణుగోపాలస్వామి దేవాలయానికి చెందిన వ్యవసాయ భూముల కౌలు పెంపుదలపై నేడు దేవస్థానం నందు కౌలురైతులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో లక్ష్మణరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ భాస్కర్, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సంతోష్ రెడ్డి,ఈవో గుజ్జుల కొండారెడ్డి సమక్షంలో కౌలు రైతులతో కౌలు పెంపుదలపై సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కౌలు పెంపుదలపై నిర్వహించనున్న సమావేశానికి కౌలు రైతులందరూ హాజరుకావాలని ఆయన కోరారు.

## ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలి: డిఆర్‌డిఓ నాగిరెడ్డి



**ఆలేరు,మేజర్ న్యూస్:** ఆలేరుపట్టణ కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశానికి డి.ఆర్.డి.ఓ నాగిరెడ్డి హాజరై మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధి హామీ పనులను ముమ్మరంగా చేపట్టాలని,నర్సరీ పనులను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే మంజూరైన పశువుల షెడ్?లు,గొర్రెల షెడ్‌లు,నాడెప్ కంపోస్ట్ షెడ్‌లు, అజోలా యూనిట్లు,కోళ్ల షెడ్?లను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఎం.పీ.డి.ఓ ఎం. సత్యాంజనేయ ప్రసాద్,ఎం.పీ.ఓ ఎం.అనురాధ, ఏ.ఈ (ఆర్.డబ్ల్యూ.ఎస్) సుప్రియ,ఏపీవోఎన్.అరుణకుమారి,టి.ఏఎం. మానస, సి.ఓ లక్ష్మి,సరళ, పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## బీజేపీ జెండా ఆవిష్కరణ



ఆలేరు,మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షునిగా నితిన్ నబీన్ గారు ఎన్నికైన శుభసందర్భాన్ని పురస్కరించుకొని,జిల్లా పార్టీ పిలుపు మేరకుఆలేరు పట్టణంలో బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అనంతరం నాయకులు నితిన్ నబీన్ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ,పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.దేశ అభివృద్ధి,ప్రజాసేవ,యువత సాధికారత, రైతు సంక్షేమం లక్ష్యాలుగా బీజేపీ ముందుకు సాగుతుందని నాయకులు తమ ప్రసంగాలలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోపట్టణ అధ్యక్షుడు నందగంగేష్,పట్టణ జనరల్ సెక్రటరీలు సుంకరి సృజన్ కుమార్ గౌడ్,ఎలగల వెంకటేష్,జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్డేమాన్ నరేందర్,పట్టణ ఉపాధ్యక్షుడు సుక్కరాజు,సీనియర్ నాయకులు పంపరి లక్ష్మీనారాయణ, బందెల సుభాష్, కళ్లెం రాజు గౌడ్, పస్తం అంజనేయులు, పత్తి రాములు,ఓబీసీ పట్టణ అధ్యక్షుడు ఎగ్గిడి సంపత్,జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షుడు కంతుల శంకర్,కిసాన్ మోర్చా అధ్యక్షుడు పూల హనుమంతు,సముద్రాల శ్రీనివాస్, బోడపట్ల రాజశేఖర్, కటకం నందం, సముద్రాల కల్పన, పబ్బోజు విజయలక్ష్మి, పాశికంటి సంపత్, పేరెపు ఆనంద్, కటకం వెంకటేష్, మైదం భాస్కర్, జూకంటి సంపత్, గుర్రం నరసింహులు, అమృతం నరసింహులు, ఎలగందుల రమేష్, పాశికంటి శ్రీనివాస్, కుడికాల మురళి, చింతకింది వినయ్ పాల్గొన్నారు.

## పభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం కబ్జా



**బొమ్మలరామారం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణాన్ని 137 సర్వేనెంబర్ పట్టాదారు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కేటాయించినటువంటి 5 ఎకరాల స్థలంలో కొంత భాగాన్ని ఆక్రమించిఖడీలు వేయడం జరిగిందని గ్రామానికి చెందిన నాయకులు, యువకులు తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.గతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కలెక్టర్ కేటాయించిన 5 ఎకరాల భూమిలో కొంత భాగాన్ని ఆక్రమించిన భూమిని రీ సర్వే చేసి కళాశాల భూమిని కాపాడి కబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తులను చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని తహసిల్దార్‌కు విన్నవించారు.

## మృతుని కుటుంబానికి అండగా బి.ఆర్. ఫౌండేషన్

మోత్కూర్,మేజర్ న్యూస్: మండలంలోని పాటిమట్లగ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన సిరిపురం ఉమేష్ మంగళవారం ఆకాల మృతి చెందడం పట్ల కోక బి.ఆర్. ఫౌండేషన్ చైర్మెన్ కోక బిక్షం సంతాపం వ్యక్తం చేశారు.డబ్బులు లేక అంత్యక్రియలకు ఇబ్బందులు పడుతున్న ఉమేష్ కుటుంబానికి కోక బి.ఆర్.ఫౌండేషన్ పక్షాన సహాయ, సహకారాలు అందచేసినట్లు బిక్షం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కురిమేటి యాదయ్య,చిరుమర్తి యాదయ్య , కురిమేటి నరేందర్, సూరారం యాదయ్య, కురిమేటి నరేందర్, కురుమేటి అను, కురిమేటి సాయి, కురిమేటి సుమన్, బూడిద ప్రవీణ్, డాక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై, బెల్ట్‌ల పంపిణీ



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలోని గోవిందపురంలో గల ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 70 మంది విద్యార్థులకు ఓపెన్ ఐస్ సొసైటీ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో మంగళవారం టై బెల్టులను అందజేశారు. ఈసందర్భంగా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 15ప్రభుత్వపాఠశాలల్లోని 750మందివిద్యార్థులకు రూ.50 వేలు విలువ చేసే టై,బెల్టులను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. అనంతరం పాఠశాల హెచ్‌ఎంశ్రీనివాస్ మాట్లాడుతూ స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై,బెల్టులను అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్ వీరస్వామి సంస్థ సభ్యులు కోడిమేల లక్ష్మణ్, పిల్లి శివశంకర్, కలాం సంపత్ కుమార్ పాల్గొన్నారు.

## బాలికల విద్యకు ప్రోత్సాహమే బాల్యవివాహాలను అరికట్టేందుకు పరిష్కారం

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** బాలిక విద్యను ప్రోత్సహించడమే బాల్యవివాహాలను అరికట్టేందుకు పరిష్కారమని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన కలెక్టరేట్ ప్రాంగణంలో "ఆశ్రిత" స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ శాఖ సహకారంతోబాల్య వివాహాల నిర్మూలనపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో "జాగ్రత్త" పేరుతో రూపొందించిన బాల్య వివాహాల విముక్తి ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. దేశంలో ఆదర్శ భావాలు, అభివృద్ధి చెందుతున్న సమయంలో బాల్య వివాహాలలాంటి సామాజిక రుగ్మతలు ఉండరాదని కలెక్టర్ అన్నారు. అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండక ముందే బాల్య వివాహాలు చేయడం చట్ట విరుద్ధమే కాక, నేరమని, ఈ చర్యలు బాలల భవిష్యత్తును దెబ్బతీయడమే కాకుండా, వారి ఆరోగ్యం, విద్య, హక్కులపై తీవ్ర ప్రభావం చూపుతాయని అన్నారు.బాల్యవివాహాలు జరగకుండా ఉండాలంటే చదువు ఒకటే మార్గమని, విద్య పట్ల పిల్లలకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, తల్లిదండ్రులలో మార్పు రావాలన్నారు.బాల్యా వివాహాల నిరోధక చట్టం ప్రకారం బాల్య వివాహాలు నేరమని, ఎవరు బాల్య వివాహాలు చేసిన కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు ఈ విషయంలో బాధ్యతగా వ్యవహరించి బాల్యవివాహాలనుఅడ్డుకోవాలని కోరారు.బాల్యవివాహల నిర్మూలనకు రూపొం దించిన ప్రచార రథం జిల్లా వ్యాప్తంగా గ్రామాలు , మండలాల్లో తిరుగుతూ పాటలు, నినాదాలు, పోస్టర్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తుందని, ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి,ఆశ్రిత స్వచ్ఛంధ సంస్థ డైరెక్టర్ నాగరాజు, గణేష్, చింతకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిపై సర్పంచ్ రాపోలు దృష్టి!



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** మండలంలోని శివన్నగూడ గ్రామం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రాపోలు యాదగిరితో నేడు ఒక కొత్త మార్గంలో ప్రజల సమస్యలను తెలుసుకొని వ్యూహాత్మక ప్రణాళికతో ముందుకు సాగుతోంది. మంగళవారం సర్పంచ్ రాపోలు పాలకవర్గ సభ్యులతో మమేకమై అధికారులతో కలిసి వీధులలో పర్యటించారు. త్వరలో చేపట్టబోవు అండర్ డ్రైనేజ్ సిస్టం గురించి అధికారులతో మాట్లాడారు. గ్రామంలో నీటి పైప్లైన్ మరమ్మత్తులను గురించి సంబంధిత ఏఈ వెంకటేశ్వర్లను గ్రామానికి పిలిచి త్వరితగతిన పూర్తి చేయాలని ఆయనకు సూచించారు. ప్రతి వీధిలో సిసి రోడ్డు నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. కొన్ని సంవత్సరాలుగా తమ ఇంటి పరిసరాలలో పందులను పెంచుకుంటున్న ఎరుకలి కుటుంబాలతో ఆయన మాట్లాడారు. ఇంటి ఆవరణంలో పందులు పెంచుకుంటే వ్యాధులకు గురవుతారని గ్రామ చివరన పందుల పెంపకం కోసం స్థలం కేటాయిస్తానని ఆ కుటుంబాలకు సర్పంచ్ హామీ ఇచ్చారు. శివన్నగూడ గ్రామం ఎల్ఈడీ విద్యుత్ కాంతులతో వెలగాలని రాపోలు ప్రణాళిక సిద్ధం చేశారు. ప్రతి ఇంటి చుట్టూ పరిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు. గ్రామంలో వార్డుల వైస్ గా పరిశుభ్రత నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలక్ష్మి, పాలకవర్గసభ్యులు, గ్రామప్రజలు ఉన్నారు.

## రైతు సంక్షేమం, సమాజ ఆరోగ్యానికి సుఫల యాత్ర



**మునగాల, మేజర్ న్యూస్:** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కేంద్రంలో మంగళవారం శ్రీ భక్త రామదాసు స్థూపం నుంచి రైతు సంక్షేమము సమాజ ఆరోగ్యా నికి సుఫల యాత్ర. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి వారు. పాదయాత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల పరిధిలోని నరసింహపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ వారితో పాదయాత్రలో పాల్గొన్నారు. ముందుగా సిద్ధార్థ యోగ విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేసిన రైతులతో సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా సర్పంచి సత్యనారాయణ మాట్లా డుతూ ఒక ఆధ్యాత్మిక వేత్తగా ఉన్న శ్రీ శ్రీ రామానుజ చిన్న జీయర్ స్వామి. రైతుల కోసం. రైతుల బాగు కోసం సమాజ హితం కోసం సనాతన ధర్మం కోసంవారి కృషి అభినందనీయమని. ప్రతి ఒక్కరూ వారి సందేశాన్ని పాటించి, ప్రకృతికి పర్యావరణానికి. సకల జీవరాసులకు హాని కలిగించకుండా ఉండాలని రైతులు ఆర్గా నిక్ పంటల వైపు మొగ్గు చూపాలని సేంద్రీయ ఎరువులతోనే పంటలు పండించాలని. రాబోయే రోజుల్లో. ఫెర్టిలైజర్స్ ను క్రమ క్రమంగా తగ్గించాలని ఈ ఫర్టిలై జర్స్ వల్ల ప్రతి ఒక్కరూ వివిధ వ్యాధుల బారిన పడుతున్నారని.అలాగే ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో సమాజ సేవలో ముందుండాలని. ప్రతి ఇంటిలో గోమాత ఉండాలని ప్రతి గ్రామంలో గోశాల ఏర్పాటు చేసుకోవాలని తమ పిల్లలు తల్లిదండ్రుల పట్ల. గౌరవ మర్యాదలతో మెలగాలని అలాగే సర్వ మానావాళికి ఆరాధ్యుడైన ఖమ్మం జిల్లాలో కొలువై ఉన్న శ్రీరామచంద్రుడి ఆశీస్సులతో భక్త రామదాసు నెలయాడిన. ప్రాంతమైన నేలకొండపల్లి నుంచి ఈ రైతు సుఫల యాత్ర. ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పిన చిన్న జీయర్ స్వామి సూక్తులను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన యువకులు రేవూరి బాబు కిన్నెర మనోజ్. కిన్నెర హరీష్ బీమపంగు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలు పాటించి ప్రమాదాలను అరికట్టాలి



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ఎస్సై బండి మోహన్ అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రం పాత బస్టాండ్ లో రోడ్డు భద్రత గురించి ప్రజల కు అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. రోడ్డు భద్రతా వారోత్సవాలను ఏటా నిర్వహించి వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకె ళ్లాలని చెప్పారు. కండీషన్‌లో ఉన్న వాహనాలనే డ్రైవింగ్ చేయాలన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు మద్యం సేవించడం, సెల్‌ఫోన్ చూడడం, నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ బలరాం రెడ్డి పోలీస్ బృందం, తదితరులు పాల్గొన్నారు .

## ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి పత్రికలు



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధి పత్రికలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్ ముఖ్, గ్రామ సర్పంచ్ యరగాని రాధానాగరాజు అన్నారు.మంగళవారం మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో సూర్య దినపత్రిక ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. ముందు ముందు సమాజానికి ఉపయోగపడే వార్తలను, కథనాలను అందించాలని వారు కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు యరగాని బిక్షం, వార్డు మెంబర్ గువ్వల ఆంజనే యులు,సోమగాని మట్టపల్లి, సురభి గురవయ్య,వెంకన్న పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవ ఆహ్వాన పత్రిక అందజేత



**చింతపల్లి, మేజర్ న్యూస్:** చింతపల్లి మండల పరిధిలోని పోలేపల్లి రాంనగర్ గ్రామం లో ఎంతో భక్తిశ్రద్ధలతో జరిగే గట్టు పీర్ల దర్గా ఉత్సాహ ఆహ్వాన పత్రికను ఉత్సావ నిర్వాహకులు పడకంటి. జంగయ్య గౌడ్ బిఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ కి ఆహ్వాన పత్రికను అందిం చారు..ఈ కార్యక్రమంలోమాల్ లైఫ్ స్టార్ హాస్పిటల్స్ డైరెక్టర్ వినోద్ కుమార్, రాజు నాయక్, కిరణ్‌నాయక్ ,మోతిరాం నాయక్, జైపాల్‌నాయక్ పాల్గొన్నారు.

## తెలుగు ఉపాధ్యాయుడిని నియమించాలని వినతి పత్రం



మునుగోడు,మేజర్ న్యూస్:మండలంలోని పలివెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తెలుగు ఉపాధ్యాయుడిని నియమించాలని కోరుతూ మంగళవారం గ్రామ సర్పంచ్ గజ్జల ధనలక్ష్మి బాలరాజ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గోస్కొండ రాధ, మాజీ విద్యా కమిటీ చైర్మన్ పూల వెంకటేశం, విద్యార్థుల తల్లిదండ్రులు బొజ్జ వెంకన్న, పంతంగి వెంకన్న, విద్యార్థులు,గ్రామస్తులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాటి శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పలివెలలో గత సంవత్సరం నవంబర్లో జరిగిన సంఘటనలో తెలుగు ఉపాధ్యాయులు గేర నరసింహ సస్పెండ్ అయినప్పటినుండి ఇప్పటివరకు పాఠశాలలోని తెలుగు బోధన కుంటుపడిందనీ ఆవేదన వ్యక్తం చేశారు.జనవరి 5న గ్రీవెన్స్ డే లో జిల్లా విద్యాశాఖ అధికారినీ కలిసి గతంలో పనిచేసిన గేర నరసింహ తెలుగు ఉపాధ్యాయుడిని పాఠశాలలోనే నియమించాలని కోరినట్లు తెలిపారు. కానీ నేటి వరకు తెలుగు ఉపాధ్యాయుని నియమించబడనందున విద్యార్థులు నష్టపోతున్నారని గత సంవత్సరం నవంబర్ 25న జరిగిన సంఘటనలో సస్పెండ్ అయిన గేర నరసింహ తెలుగు ఉపాధ్యాయుని తిరిగి పలివెల పాఠశాలకే పంపించాలని గతంలో జరిగిన సంఘటనలో మా గ్రామస్తులకు గాని, విద్యార్థి తల్లిదండ్రులకు గాని,ఎలాంటి సంబంధం లేదనీ,పిల్లల యొక్క శ్రేయస్సు దృష్ట్యా పదవ తరగతి విద్యార్థుల పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ఆ ఉపాధ్యాయుని తిరిగి పాఠశాలలోనే కొనసాగేటట్లు చూడగలరని జిల్లా విద్యాశాఖాధికారిని విద్యార్థులు గ్రామస్తులు కోరుతున్నారు.